
మీ గళం.. మా కలం...
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక
రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :292 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 23-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రెవెన్యూ శాఖలో కొత్తగా గ్రామ పాలన అధికారుల (%ఉూ% ) పోస్టులు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థకు జీపీఓగా నామకరణం చేసింది. మొత్తం 10,924 పోస్టులను మంజూరు చేసింది. మాజీ వీఆర్వోలు, మాజీ వీఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేసింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అండగా నిలవడానికి ప్రభుత్వం కొద్దిరోజుల క్రితమే రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 5 లక్షల మందికి ఏకంగా 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనుంది. ఈ పథకం ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగ యువత లబ్ధి పొందనున్నారు. ఈ పథకంలో భాగంగా ఒక్కో లబ్దిదారుడికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. తీసుకునే లోన్ అమౌంట్ బట్టి రాయితీ 60 నుంచి 80 శాతం వరకు వస్తుంది. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6వ తేదీనుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన ఉంటుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలు మంజూరు చేస్తారు.

## తెలంగాణపై కుట్రలు..



సిద్దిపేట: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దేనని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (%ఖజ=%) ధీమా వ్యక్తం చేశారు. సింగిల్‌గా అధికారంలో వస్తామని ఉద్ఘాటించారు. బెల్లం ఉన్న దగ్గర ఈగలు వస్తాయని.. అలానే సిరిసంపదలు ఉన్న తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. గోదావరి కన్నీటి గోస పేరిట గోదావరిఖని నుంచి బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మహా పాదయాత్ర చేపట్టారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ఇవాళ(శనివారం)కోరుకంటి చందర్ మహా పాదయాత్ర ద్వారా కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు.పాదయాత్ర చేసి వచ్చిన వారితో కేసీఆర్ సమావేశమయ్యారు . ఈ సందర్భంగా కేసీఆర్ కీలక కామెంట్స్ చేశారు. పదేళ్ల తమ హయాంలో తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఇప్పుడు సమస్యల వలయంలో తెలంగాణ చిక్కుకుందని చెప్పారు. ఆనాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం తాను ఎక్కడ వెనకడుగు వేయలేదని గుర్తుచేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని కేసీఆర్ తెలిపారు.

తెలంగాణకు ఆనాడు దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ మోసం చేసిందని కేసీఆర్ విమర్శించారు. ఏపీలో కూటమి లేకుంటే సీఎం చంద్రబాబు గెలిచేవారు కాదని చెప్పారు. బలవంతంగా తెలంగాణను ఆంధ్రాలో కలిపారని మండిపడ్డారు. ఈ నేలపై ఎవరూ శాశ్వతం కాదని చెప్పారు. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని ఉద్ఘాటించారు. తెలంగాణ హక్కుల కోసం బీఆర్ఎస్ నేతలు పోరాడాలని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో పెట్టకపోయిన రైతుబంధు, కల్యాణ లక్ష్మీ పథకాలను ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనని కేసీఆర్ ఉద్ఘాటించారు.

## కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో..
## మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలకు ధరణితో దోచుకుతినడం తప్పా ఏమి తెలవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. ఈరోజు(శనివారం) అసెంబ్లీ మీడియా పాయింట్‌లో బీఆర్ఎస్ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తండ్రి చాటు కొడుకు.. మాజీ మంత్రి హరీష్‌రావు మామ చాటు అల్లుడని ఎద్దేవా చేశారు. వాళ్లు కనీసం డిప్యూటీ లీడర్లు కూడా కాదని విమర్శించారు. వాళ్లతో తాము ఏం మాట్లాడతామని దెప్పిపొడిచారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అప్పుడు డమ్మీ మంత్రిగా ఉండే వారని విమర్శించారు. ఆయనను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కనీసం గుర్తు కూడా పట్టారని అన్నారు. ప్రశాంత్ రెడ్డి మెంటల్ పట్టినట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. ఉప్పల్, నారపల్లి ఫ్లై ఓవర్ పనులు గడ్కరీతో మాట్లాడి తాను చేపిస్తున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్

2లో

## ఆ రేసులో నేను లేను..
## తేల్చిచెప్పేసిన బండి సంజయ్



హైదరాబాద్, మార్చి 22: తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగనుంది. ఈ పదవి కోసం పార్టీలోని ఆశావాహులు ఎదురుచూస్తున్న పరిస్థితి. ఆ పదవి తమకే రావాలని పలువురు సీనియర్ నేతలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా... తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో బీజేపీ అధ్యక్షుడి పదవిపై వస్తున్న వార్తలకు కేంద్రమంత్రి ఫుల్‌స్టాప్ పెట్టేశారు. 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని కేంద్రమంత్రి వెల్లడించారు. బండి సంజయ్ ఇంకా మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్

2లో

## పాడి కౌశిక్ రెడ్డిపై
## మంత్రి సీతక్క సెటైర్లు

హైదరాబాద్: అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క చెప్పారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క

2లో



## స్టాలిన్ సమక్ష్యంలో వారిద్దరూ ఒకటయ్యారు.. కిషన్‌రెడ్డి హాట్ కామెంట్స్



హైదరాబాద్: డీలిమిటేషన్ విషయంలో మోదీ ప్రభుత్వంపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. ఇవాళ(శనివారం)ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ , స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అన్ని ప్రాంతాలకు, అన్నివర్గాలకు మోదీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని చెప్పారు. దక్షిణ భారతదేశానికి ఎక్కడ? అన్యాయం జరగదని స్పష్టం చేశారు. దక్షిణ భారత అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. దక్షిణ భారతదేశానికి సంబంధించి విపక్షాల సర్టిఫికెట్? అవసరం లేదని కిషన్‌రెడ్డి చెప్పారు. అన్ని ప్రాంతాలకు బీజేపీ సమన్యాయం చేస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్‌కు దురద పుడితే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి కేటీఆర్ వెళ్లి గొకుతున్నారని విమర్శించారు. డీలిమిటేషన్‌పై ఎలాంటి

2లో

## పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు

పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటున్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## స్టాలిన్ సమక్షంలో వారిద్దరూ ఒకటయ్యారు.. కిషన్‌రెడ్డి హాట్ కామెంట్స్

నిర్ణయం తీసుకోకముందే విపక్షాల నేతలు లేని పోని హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వం మీద బురద జల్లుతున్నారని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## నీటి ఆవశ్యకతపై అవగాహనా







నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : వరల్డ్ వాటర్ డే సందర్భంగా కొండాపూర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో నీరు పొదుపు, ఇంకుడుగుంతలు అవసరం, నీటిని వృధా, తగ్గించడం,రాబోవు రోజులలో నీటి కష్టాలు ఎలా ఎదుర్కోవాలనే అంశం పై %శ్రీ% వాటర్ వర్క్స్ సిబ్బంది అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీ ఎం. రాజేష్, డి జీ ఎం శరత్ రెడ్డి, కొండాపూర్ డివిజన్ మేనేజర్ సందీప్, డోయేన్స్ మేనేజర్ విక్రమ్ రెడ్డి, ఏ, బి, సి, బ్లాక్ అసోసియేషన్ వారు కత్తుల శివకుమార్, జగన్మోహన్ రెడ్డి, ప్రసాద్ రావు. డాక్టర్ మల్లేష్ శ్రీరాంనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం అక్రమ నిలువల పట్టివేత



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 22) మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో రేషన్ బియ్యం అక్రమ నిలువలను పట్టుకునట్లు నాగారం ఎస్ఐ ఎమ్. ఐలయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే వర్ధమానుకోట గ్రామానికి చెందిన దర్శనం మల్లయ్య ఇంటి వద్ద రేకుల కింద తెల్లని ప్లాస్టిక్ బస్తాలలో రేషన్ బియ్యం మూటలు కట్టి ఉన్నవని, విశ్వసనీయ సమాచారంతో అక్కడికి వెళ్లి వాటి గురించి ఆరా తీయగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ కు చెందిన సూరారపు రఘుయేల్ తన బావ అయిన దర్శనం మల్లయ్య వర్ధమానుకోట వాసి ఆరోగ్యం బాగా లేకపోతే చూడడానికి వచ్చి తన భార్య అయిన అనసూయతో కలిసి ఇక్కడ రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి మా గ్రామంలో ఎక్కువ ధరకు అమ్మితే లాభం వస్తున్నదని, చుట్టూ ప్రక్కల వారికి రేషన్ బియ్యం తింటే ఆరోగ్యం చెడిపోతుందని మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి పది క్వింటాల వరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి సుమారు 25 బస్థాలలో నింపి అవకాశం ఉన్నప్పుడు మా గ్రామానికి తీసుకొని వెళుటకు మా బావ అయిన దర్శనం మల్లయ్య ఇంటి వద్ద ఉంచినాము అని చెప్పగా రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. ఐలయ్య తెలిపారు.

## కేసీఆర్ రాజకీయాల నుంచి తప్పుకో.. మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్

నేతలకు అబద్దాలతో బతకడం బాగా అలవాటైందని ఎద్దేవా చేశారు. త్వరలో ఉస్మానియా హాస్పిటల్‌కు టెండర్లు పిలుస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్ నేతలకు మెంటల్.. మైండ్ పనిచేయడం లేదని విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను ఎర్రగడ్డ హాస్పిటల్‌కు పంపించాలని ఎద్దేవా చేశారు. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ చెప్పిన అబద్ధాలకు అసలు శిక్షలే సరిపోవని చెప్పారు. కేసీఆర్ పదిలక్షల అబద్ధాలు ఆడారని విమర్శించారు. కేసీఆర్ మీద సభా హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇవ్వాలని అన్నారు. దళితుడిని సీఎం చేయకపోతే తల తీసుకుంటానని ఆయన అన్నారని గుర్తుచేశారు. కేసీఆర్‌ను తలతీసి ఇవ్వమని అడగాలని అన్నారు. లేదంటే రాజకీయాల నుంచి తప్పుకోమని చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో అర్థంలేని ప్రశ్నలు వేస్తున్నారని విమర్శించారు. సభలో హరీష్‌రావు వేసిన ప్రశ్నే తప్పు అని చెప్పారు. ఏడేళ్ల నుంచి నారపల్లి బ్రిడ్జ్ కట్టలేక పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తనపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు చేశారు.

## ఆ రేసులో నేను లేను.. తేల్చిచెప్పేసిన బండి సంజయ్

చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## బీజేపీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడుగా వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి.......

### ఘనంగా సన్మానించిన శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు,కార్యకర్తలు.



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి బీజేపీ పార్టీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు,నాయకులూ ఘనంగా సన్మానించారు. భారతీయ జనతా పార్టీ సంస్థ గత నిర్ణయాలను, పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన కార్యక్రమాలను, నిర్వర్తించవలసిన విధివిధానాలను అనుసరించడానికి తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించిన సందర్భంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి నూతనంగా రాష్ట్ర పార్టీ శ్రీనివాస్ రెడ్డి ని నియమితులైన సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షులకు అభినందనలు తెలుపుతూ నియోజకవర్గ సీనియర్ నాయకులు అశోక్ కురుమ, రవీంద్రరావు,భాస్కర్, రెడ్డి,కె .నరేష్,రామరాజు ,బుచ్చిరెడ్డి ,కేశవులు, వసంత్ యాదవ్ ,నాగుల్ గౌడ్ ,నరేందర్ రెడ్డి ,నర్సింగ్ యాదవ్ ,చారి,ఎల్లేష్, రాధాకృష్ణ యాదవ్, సీతారామరాజు, వినయ, వరలక్ష్మి ,పద్మ , డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పరిచయ వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ సమక్షంలో శనివారం మసీద్ బండ కొండాపూర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంకిత భావం, చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పకుండా అందరికీ పదవులు లభిస్తాయని అదేవిధంగా పార్టీ సంస్థగతంగా అభివృద్ధి చెంది భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించవచ్చునని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.తనపై నమ్మకం ఉంచి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ కచ్చితంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అందరి సహకారంతో రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను,కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను నిరసిస్తూ ఎప్పటికప్పుడు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థగతంగా పార్టీని అభివృద్ధి చేయడమే నా ఏకైక లక్ష్యమని దీనికిగాను నాయకులు ,కార్యకర్తలు ఏక అభిప్రాయంతో పనిచేసి రానున్న ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపుకు మనమంతా కలిసి పని చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలి అంటే సంస్థగతంగా పార్టీ అభివృద్ధి చెందాలని శ్రీనివాస్ రెడ్డి సలహాలు, సూచనలు తీసుకొని రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో అన్ని డివిజన్ల లో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఇప్పటినుంచే ఎవరైతే కార్పొరేటర్స్ గా పోటీ చేయాలనుకున్నవారు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు కాని 6 గ్యారంటీలను, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, మహిళలకు, యువతకు, వృద్ధులకు ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగడుతూ అజాక్షేత్రంలో నిమగ్నం కావాలని నాయకులకు ,కార్యకర్తలకు సూచిస్తూ శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మహిళా మోర్చా, యువ మోర్చా ,ఎస్సి మోర్చా, ఎస్టీ మోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద ముంపునకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ఎన్‌డీపీ అండర్ %ఎ-జxుx% లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శనివారం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. %=జజ% బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ రాజు, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, కే.రాంచందర్, కొండల్ రెడ్డి, నారాయణ, లక్ష్మణ్, బచ్చు రాజు, ఖాజా పాషా, గోవింద్ చారీ, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పవన్, రాము, గోపాల్, సయ్యద్ మీర్ అలీ, అహ్మద్, సుభాష్, యాదగిరి, సురేష్, మహేష్ చారీ, రాజు, వినయ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షునిగా తీగల పరశురాములు నియామకం

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు తీగల పరశురాములును మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడిగా నియమించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నందమూరి రజనీకాంత్ ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు పరుశరాములు మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.



# గ్రామీణ వ్యవసాయ కూలీల సమస్యలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించండి

## బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు

హనుమకొండ మార్చి 22 నమస్తే హైదరాబాద్:
కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని, స్వాతంత్రం వచ్చిన 77 ఏళ్ల తర్వాత కూడా ఉండడానికి ఇండ్లు, బ్రతుకుదెరువుకు భూమి లేని పేదలు కోట్లాదిమంది ఉన్నారని, ఇది అత్యంత ఘోరమైన విషయమని దీన్ని దృష్టిలో ఉంచుకొని పేదరికం రూపుమాపాల్సిన కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు గ్రామీణ పేదలకు బడ్జెట్ కేటాయింపుల్ని తగ్గించడమే కాకుండా అంతో ఇంతో ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేస్తున్నదని వెంకట్ రాములు అన్నారు. హనుమకొండ బాలసముద్రం లో గల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో మునిగాల బిక్షపతి అధ్యక్షతన జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ ధనవంతులకు ముఖ్యంగా కార్పొరేట్లకు అనేక రాయితీలు ఇవ్వడమే కాకుండా వాళ్లకు బ్యాంకులు ఇచ్చిన లక్షల కోట్ల రుణాలను సైతం ఒకపక్క మాఫీ చేస్తూ ప్రభుత్వం పేదల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. అనేక దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న కొద్దో గొప్పో హక్కులను కేంద్రం కాలరాసే ప్రయత్నం చేస్తే అనుభవం ఉన్న కార్మిక వర్గం పదునైన




పోరాటాలు చేసి ప్రభుత్వం మెడలు వంచక తప్పదని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి పెద్ద మొత్తంలో నిదులు కేటాయించి భూమిలేని వ్యవసాయకులకు సంవత్సరానికి 12000 పథకాన్ని సక్రమంగా మన పరచాలన్నారు. రాష్ట్రంలోని గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని, వారికి పక్కా గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ ప్రాంత పేదల సమస్యల పరిష్కారానికి వచ్చే నెల నుంచి క్రమ పద్ధతిలో పోరాటాలకు సంఘము రూపకల్పన చేసిందని, అట్టి పోరాటాల్లో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున సమీకరించబడాలని, అందుకు జిల్లా కమిటీ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా వెంకట్రాములు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి వెంకటరాజ%శీ%, సహాయ కార్యదర్శి బొట్టు బిక్షపతి, నాయకులు గోకల రాజయ్య, పసునూరి సునీల్, కొట్టెపాక రవి, జూపాక రవి తదితరులతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# చిలుకమ్మా చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీమంత్రి ఎర్రబెల్లి




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం ధర్మపురం లకవత్ తండా బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కవిత ఆనంద్ వారి తల్లి చిలుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిలకమ్మా ఇంటి దగ్గరికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుని పరామర్శించిన జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య



దేవర్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామానికి చెందిన గోడిశాల శ్రీనివాస్, ప్రమాదానికి గురై హైదరాబాదులోని సుప్రజ హాస్పిటల్ లో మేజర్ ఆపరేషన్ అయి 16 రోజుల నుండి ట్రీట్మెంట్ పొందుతున్న శ్రీనివాసును శనివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పరిధిల భాస్కర్ పరామర్శించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వీరికి రక్షణ కవచం ఇచ్చి ఉంటే ఈ ప్రమాదాలు జరిగి ఉండేవి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో గోవింద్ అనే గీత కార్మికుడు రక్షణ కవచం వాడడం వల్ల చెట్టు పైనుండి జారినప్పటికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియో ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతాం.

గత మూడు సంవత్సరాల నుండి చెట్టు పై నుండి పడి ప్రమాదానికి గురైన వారికి సుప్రజా హాస్పిటల్ లో ఉచితంగా వైద్యం అందిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ గారికి కల్లు గీత కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలియజేస్తున్నాం

ఈ కాలంలో.66 మందికి ఉచితంగా వైద్యం అందించారు. వారి సేవలు ఇదే విధంగా ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగింది.

వారు మాట్లాడుతూ. యాదగిరిగుట్టలో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర సభలో ఇచ్చిన మాట ప్రకారం ప్రమాదం జరిగిన కల్లుగీత కార్మికులకు ఉచితంగా వైద్య సేవలందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్.జిల్లా కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్ , మండల అధ్యక్షులు ఉప్పునుంతల అయోధ్య, పెద్దగోని శీను, కారు పోతుల నారాయణ, గోడిశాల బిక్షపతి, మామిండ్ల రాములు, గౌడిశాల రమేష్ , గుడిశాల కిరణ్ గైని నవీన్, పరిధిల భరత్ కుమార్, గాద గాని దయాకర్ , సిగ మహేష్ , గౌడిశాల యాదమ్మ, గోడిశాల సప్న, బాధిత కుటుంబ సభ్యులు, హాస్పిటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరికలు

## బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పెద్ద గౌని రాజు ఆధ్వర్యంలో రామరాజు పల్లి గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ హాజరైనారు అనంతరం కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ నుండి నాయకులు బిజెపి పార్టీలో చేరారు చేరిన వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేద ప్రజలకు ఆరు గ్యారెంటీలు ఇస్తానని చెప్పి మోసం చేసిన రేవంత్ రెడ్డికి బిజెపి పార్టీ నుండి గుణపాఠం తప్పదని తెలిపారు. ప్రజలు కోరుకునేది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి బిజెపి పార్టీలో చేరుతున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ అంటేనే కాంగ్రెస్ కు భయం పట్టుకుందని అన్నారు. రామరాజు పల్లి నుండి బిజెపి పార్టీలో చేరిన వారు మాదారపు కృష్ణ, శ్రీను, నరసయ్య, కృష్ణ, మరి కొంతమంది పార్టీలో చేరారు.





# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వజ్రేష్ యాదవ్, మహేష్ గౌడ్, ముజీబుద్దిన్





ఘట్కేసర్ మార్చ్ 22 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మసీద్ వద్ద ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బిబ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, హజ్ కమిటీ మెంబర్ మొహమ్మద్ ముజీబుద్దిన్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్, మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్ వాజిద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేడ్చల్ కాన్స్టెన్సీ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అశ్రఫ్ అలీ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, విచ్చేసిన కాంగ్రెస్ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం ఏ రహమాన్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖయ్యూం, ఘట్కేసర్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రఫీ ఉద్దీన్, ఫయుం, మజార్, రహీం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ తైబజార్ వేలం ఖరారు

నమస్తే హైదరాబాద్) :పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ తైబజార్ వేలం పాట ఖరారైనట్లు మండల పంచాయతీ అధికారి,అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పాక శ్రీనివాస్ తెలిపారు.శనివారం అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన తైబజార్ బహిరంగ వేలం పాటలో 5గురు సభ్యులు పాల్గొని వేలం పాట పాడారు.ఈ వేలంలో అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన షేక్ సమ్రీన్ సాలెహా అత్యధికంగా 37 లక్షల 65 వేలకు పాట పాడి టెండర్ దక్కించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటస్వామి,పంచాయతీ కార్యదర్శి మోహిన్,బిల్ కలెక్టర్ గుండా యాకయ్య,సిబ్బంది రాంచంద్రు,తదితరులు పాల్గొన్నారు.


# స్టాండర్డ్స్ పాటించకపోతే పెనాల్టీ తప్పదు మున్సిపల్ అధికారులు



ఘట్కేసర్ మార్చి 22 (నమస్తే హైదరబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని డాబాలు అండ్ హెూటల్స్ చెక్ చేసిన మున్సిపల్ అధికారులు, మయూరి దాబా నిర్వాహకులు కంటమినేషన్ మరియు అపరిశుభ్రంగా ఉ ండడం వలన పదివేల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసారం డాబా సెంట్ హెూటల్స్ చెక్ చేయడం జరుగుతుందని, నాణ్యత లోపాలు, అపరిశుభ్రమైన వాతావరణం ఉంటే సహించేది లేదని, మొదటిసారి హెచ్చరికగా ఫైన్ విధిస్తూ, రెండోసారి ఇలాగే ఉంటే లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించాలి

## ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 22: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులైన ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నిరుద్యోగ పేద ఆర్యవైశ్యులను గుర్తించి పథకంలో అవకాశం కల్పించాలని కోరారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు 1000 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘ జిల్లా నాయకులు తాడికొండ సీతయ్య బండారు దయాకర్ ఈగ లక్ష్మయ్య పోలవరపు సంతోష్ తల్లాడ కేదారి ఈగ నాగన్న మా శెట్టి వెంకన్న గోపారపు సత్యనారాయణ ఓరుగంట అశోక్ తల్లాడ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

## భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి

## బాలవికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం

నమస్తే హైదరాబాద్ : ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని బాలవికాస ప్రతినిధి పిట్టల రాణి సూచించారు. శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా బాలవికాస స్వచ్ఛంద సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఇల్లంద గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ చేపట్టి వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పై మానవ హారంగా ఏర్పడి నీటిని సంరక్షించుకుంటామని విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధి రాణి మాట్లాడుతూ ప్రాణ వాయువు తర్వాత నీరే మనకు ప్రాణాధారమని మనకు ఉన్న నీరు పరిమితమని, జలాన్ని వృధా చేయకుండా పరిమితంగా వాడుకోవాలని తెలిపారు. అదేవిదంగా వాన నీటిని సంరక్షించుకుంటూ నీటి కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కంకణబద్దులై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# సీలింగ్ భూమిలో అధికార పార్టీ నాయకుల కబ్జాలకు మినహాయింపు ఉందా...?

## మేడిపల్లి తహసీల్దార్ సాక్షిగా సర్వే నెం.1లో సీలింగ్ భూమిని ప్లాట్లు చేసి అమ్ముకున్నఅధికార పార్టీ నాయకులు

## సర్వే నెంబర్ 1 లో 6.10 ఎకరాల సీలింగ్ భూమి అంటూ గతంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన మేడిపల్లి తహసీల్దార్...

## తహసీల్దార్ జారీ చేసిన నక్షాప్రకారం 6.10ఎకరాల సీలింగ్ భూమికి అద్దులు ఏర్పాటుచేసి సూచిక బోర్డును పెట్టాలి:

## ఎం సి పీ ఐ (యు)మండల కార్యదర్శి ముడి మార్టిన్



ప్రజల వనరులను కాపాడవలసిన రెవెన్యూ అధికారులు, వందలకొట్ల విలువైన ఎకరాలకొద్ది భూములను కోళ్లగొడుతున్న రాజకీయ దళారులపై రెవెన్యూ అధికారుల చెర్యలు తీసుకోకపోవడంపట్ల అధికారుల అలసత్వానికి నిదర్శనమి ప్రజలు వాపోతున్నారు. ప్రజల వనరులపట్ల జవాబుదరిగా ఉండవలసిన తహసీల్దార్ కోర్ట్ ఆర్డర్స్ నెపంతో కాలయాపన చేస్తూ,అధికారపార్టీ నాయకుల అండదండలతోభూకబ్జాదారులకు కొమ్ముకాయడంపట్ల ప్రజలు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయడమేకాక, మేడిపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములు కాపాడాలని కోరుతున్నారు.




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ సలార్జంగ్ కుంచె సర్వే నెంబర్ 1సాయి ఐశ్వర్య కాలనీ సీలింగ్ భూమిలోని ప్లాట్ నెంబర్లు 1357%ూ,1358ూ% లోని సుమారు కోటి రూపాయలు విలువైన సీలింగ్ భూమిని భూకబ్జా దారులదగ్గర నుండి కొనుగోలుచేసి అక్రమ నిర్మాణదారుడు బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించారు. ప్రభుత్వ అసైన్డ్ సీలింగ్ భూములను కాపాడవలసిన రెవెన్యూ అధికారులు సీలింగ్ భూములను కాపాడడంలో విఫలమయ్యారని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పర్వతాపూర్ సర్వేనెంబర్ 1 సీలింగ్ లోని 6.10ఎకరాల భూమిని సీలింగ్ గా నిర్ధారించి గత 8 నెలల క్రితం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసి అట్టి అక్రమ నిర్మాణాన్ని కూల్చేశారు. రెవెన్యూ అధికారుల ఉత్తర్వులను బేకాతర చేస్తూ కూల్చి వేసిన స్థలంలోనే యదేచ్ఛగా అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. కూల్చిన స్థలంలోనే కోర్ట్ ఆర్డర్ ముసుగులో ఏదేచ్ఛగా నిర్మాణం చేస్తున్నారని అక్రమ నిర్మాణాలపై గ్రామ పెద్దలు ప్రజా సంఘాలు పలు పత్రిక కథనాల ద్వారా ఆరోపణలు వస్తున్న తమకేమీ పట్టనట్టుగా రాజకీయ దళారుల అండదండలతో అక్రమ నిర్మాణాదారులకు కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ సీలింగ్ భూమిని మేడిపల్లి మండలం తహసిల్దార్ సాక్షిగా ఫలహారంలా పంచి పెడుతున్నారని ఎం సి పి ఐ(యు)మేడిపల్లి మండల కార్యదర్శి ముడి మార్టిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రభుత్వ అసైన్డ్ సీలింగ్ భూములను మేడిపల్లి మండలం తహసీల్దార్ ప్రభుత్వ స్థలాలను రక్షించడంలో విపల మాయ్యారనడానికి ఇదొక నిదర్శనం. సర్వే నెం. 1సీలింగ్ లోని 6.10ఎకరాల సీలింగ్ భూమికి అద్దులు ఏర్పాటు చేసి సూచిక బోర్డు ను ఏర్పాటు చేయాలని, దీనితోపాటుసర్వే నెం. 1 సీలింగ్ లోని ప్లాట్ నెంబర్లు 1357%ూ, 1358ూ% లోని సీలింగ్ భూమిని ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని తొలగించి సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ సీలింగ్ భూమిని ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకున్న అక్రమంగా నిర్మించిన, అక్రమ నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ అసైన్డ్ సీలింగ్ భూములను కాపాడి ప్రజాప్రయోజనాలకు వాడాలని ముడి మార్టిన్ ఈ సందర్భంగా మేడిపల్లి తహసీల్దారును డిమాండ్ చేశారు. లేని పక్షాన ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

## పరకాల మండల,మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్ రిజ్వీ

నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పరకాల మండల,మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్ రిజ్వీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాఫర్ రిజ్వీ మాట్లాడుతూ ఉగాది రోజున సూర్యపేటలోని మట్టపల్లి ఆలయం నుంచి పేద ప్రజలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా రెండు కోట్ల మందికి పైగా లబ్ధిదారులు 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందుకోనున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా మరో మారు సీఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని రుజువైందన్నారు. పేద ప్రజలకు ఉగాది నుండి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించడం చారిత్రాత్మక నిర్ణయమని ఈ పథకం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించనున్న సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు తెలంగాణ పేద ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జాఫర్ రిజ్వీ తెలిపారు.



# కొండేటి సుప్రియకు టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డు

## ఎమ్మెల్యే నాయిని,ఎమ్మెల్సీ ఎల్ రమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సుప్రియ





నమస్తే హైదరాబాద్ : టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డు కొండేటి సుప్రియకు దక్కింది. శనివారం హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని చైతన్య కాలేజ్ లో నిర్వహించిన 13వ స్నాతకోత్సవం కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట పట్టణానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ కొండేటి శ్రీనివాస్ సువర్ణ దంపతుల కూతురు కొండేటి సుప్రియకు బెస్ట్ టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎల్ రమణ,డాక్టర్ మూర్తి (ఎఫ్ఆర్ఈఎస్ లండన్ ) లు హాజరయ్యారు. కాగా టాపర్ ఆఫ్ ది టీం గోల్డ్ మెడల్ అవార్డుకు ఎంపికైన సుప్రియకు అతిధుల చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సుప్రియ తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురుకు గోల్డ్ మెడల్ దక్కడం సంతోషంగా ఉందని భవిష్యత్ లో చదువులో మరింతగా రాణించి ఉన్నతమైన స్థానాన్ని పొందాలని అకాంక్షించారు.

# పర్వతగిరి రిజర్వాయర్ పనులపై విజిలెన్స్ విచారణను వేగవంతం చేయండి

## అసెంబ్లీలో చర్చించిన వర్ధన్నపేట కేఆర్ నాగరాజు



నమస్తే హైదరాబాద్ : పర్వతగిరి రిజర్వాయర్ పనులపై విజిలెన్స్ విచారణను వేగవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం అసెంబ్లీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పర్వతగిరి మండల కేంద్రంలో పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేశారని,రిజర్వాయర్ నిర్మాణంలో అవకతవకలకు పాల్పడి నాసిరకం పనులు చేసి 80 లక్షల రూపాయల బిల్లులు తీసుకున్నారని ఈ విషయం పట్ల గతంలోనే విజిలెన్స్ కు ఫిర్యాదు  చేశామన్నారు. అది ఇంకా విచారణలో ఉందన్నారు. పర్వతగిరి రిజర్వాయర్ కింద ఆయకట్టు సుమారు 2500 నుంచి 3000 ఎకరాలు వరి పంట సాగులో ఉంది. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో దీన్ని గుర్తించలేకపోగా భూమి అంతా అన్యాక్రాంతం అయ్యిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేసిన పాపాలను మోస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సరిచేసే పనిలో ఉందన్నారు. దయచేసి అధ్యక్ష మీ ద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్తున్న వారు త్వరలోనే దీని పైన స్పందించి దర్యాప్తు ముమ్మరం చేయించి రైతులకు న్యాయం చేసి రిజర్వాయర్ ఆయకట్టును కాపాడాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పీకర్ ను కోరారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి






నమస్తే హైదరాబాద్ : :రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా వ్యవసాయ రంగానికి అత్యధికంగా 24,439 కోట్ల రూపాయలను,రైతు భరోసాకు 18000 కోట్లను,పశుసంవర్ధక శాఖకు 1674 కోట్లను కేటాయించి రైతులకు మేలు చేసే విధంగా బడ్జెట్ ను కేటాయించటం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు శనివారం పరకాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సభ్యులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యధిక బడ్జెట్ కేటాయించడం ఎంతో సాహొసాపేతమైన నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్ (బుజ్జన్న),డైరెక్టర్లు బొమ్మకంటి రుద్రమదేవి,నల్లెల్ల కుమారస్వామి,పెండెల కుమారస్వామి,దాసరి బిక్షపతి,బుడిమే రాజయ్య, శానం కుమారస్వామి,వైద్యుల వెంకటరాజు రెడ్డి, భోగం కమల,ఎండి రంజాన్,స్వామి రావు,పరకాల, నడికూడా,శాయంపేట మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం.. డాక్టర్ వినిత

## రసాయన శాస్త్రంలో డాక్టర్ పట్టా సాధించిన యువతి హర్షం వ్యక్తం చేస్తున్న ల్యాబర్తి ప్రజలు



నమస్తే హైదరాబాద్ : :మనిషి జీవితంలో క్రమశిక్షణతో కూడిన పట్టుదల గెలుపుకు సోపానం అవుతుందని నిరూపించారు విద్యా కుసుమం బడితపురం వినిత. వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బడితపురం పద్మ ఉపేందర్ దంపతుల కుమార్తె వినిత. చిన్నతనం నుండే చదువుపై మక్కువ పెంచుకుంది. జఫర్ ఘడ్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదివింది. పదిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో హన్మకొండ ఎస్సార్ కాలేజీలో ఇంటర్ చదవడానికి ఫ్రీ సీట్ వచ్చింది. అందులోనూ ప్రతిభ కనబరచడంతో స్వల్ప ఫీజుతో చైతన్య యూనివర్సిటీలో డిగ్రీ చదవడానికి అవకాశం లభించింది. దాంతో చదువులో ఉన్నతంగా రాణించాలనే సంకల్పంతో డిగ్రీ పూర్తి చేసి అందులోనే రసాయన శాస్త్ర విభాగంలో సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యుయేషన్ ఆఫ్ సమ్ నావల్ పైరాజోల్, తాలజైన్ అండ్ క్వినోక్సిలిస్ డెరివేటివ్స్ అండ్ దెయిర్ మాలిక్యూలర్ డాకింగ్ స్టడీస్ అనే అంశంపై ప్రొఫెసర్ బి శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన చేసింది. తీసుకున్న అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడంతో శనివారం హైదరాబాద్ లోని చైతన్య యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్ఐపిఈఆర్ గౌహతి డైరెక్టర్,పీ హెచ్ డి ఎఫ్ఆర్ఇఎస్ లండన్ డాక్టర్ యుఎస్ఎన్ మూర్తి, టూరిజం,షుగర్,లేబర్,ఎంప్లాయిమెంట్ మాజీమంత్రి ఈ పెద్దిరెడ్డి చేతుల మీదుగా వినిత పీ హెచ్ డి డాక్టర్ పట్టా తీసుకున్నారు. దీంతో  యూనివర్సిటీ ఛాన్సలర్సి డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు వినితకు అభినందనలు తెలిపారు.



# ఎంపీలు వద్దిరాజు,సురేష్ రెడ్డి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లకు సన్మానం

## సన్మానించిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్



నమస్తే హైదరాబాద్ : :తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,ఎమ్మెల్సీ సుంకర (శంభీపూర్)రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ప్రధాన కార్యదర్శి,ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యాన చెన్నైలో జేఏసీ ఫర్ ఫేర్ డీలిమిటేషన్ పేరుతో శనివారం సమావేశం జరిగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ అఖిల పక్ష సమావేశం ఏర్పాటైంది. ఐటీసీ గ్రాండ్ చోళా హోటల్ లో జరిగిన ఈ సమావేశానికి హాజరైన సందర్భంగా స్టాలిన్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీలు రవిచంద్ర,సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,మాజీ ఎంపీ వినోద్ కుమార్,ఎమ్మెల్సీ రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలను బహుకరించారు. ఈ సందర్భంగా స్టాలిన్ వెంట ఆయన కుమారుడు,ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్,ఎంపీలు దయానిధి మారన్,కనుమొళి, తదితర ప్రముఖులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన నిర్వహిస్తుందని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. ఆయన మాట్లాడుతూ... రైతులకు, యువకులకు, మహిళలకు లాభం చేకూరస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించెందుకు ఉద్యమిచ్చే దిశగా అన్ని రంగాల శ్రేయస్సు కొరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం అభినందనీయమని రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా చేయడమనేది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం కంటే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో చూపారని, ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపిన ఘనత సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు.

# ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**నమస్తే హైదరాబాద్ :** ప్రతి పేదోడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని, ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిదిలోని పలు గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు నాగరాజు ప్రత్యేక చొరవతో మండలంలో ఇప్పటి వరకు 174 మంది లబ్దిదారులకు 59 లక్షల రూపాయల పైచిలుకు చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 20 మందికి మంజూరు కాపీలు సుమారు 30 లక్షల పైచిలుక రూపాయలను పర్వతగిరి మండలానికి అందించినందుకు ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం, ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వం ముందుకుసాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యానికే పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంకపాక గ్రామ శాఖ అధ్యక్షులు పాషా, చౌటపల్లి సొసైటీ వైస్ చైర్మన్ మధుసూదన్ రావు, బూత్ కన్వీనర్ గంధం సంపత్, లింగయ్య, రావూరు మోథ్యా తండా గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, రవి వాంగోత్ రవి, వివిధ గ్రామాల నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# భూగర్భ జలాలను పెంపొందించేందుకు రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలు

## ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్, తహసీల్దార్ వెంకటస్వామి

**నమస్తే హైదరాబాద్ :** :భూగర్భ జలాలను పెంపొందించేందుకు రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలు దోహదపడుతాయని పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ అన్నారు. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో, తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో వర్షపు నీటిని భూమిలో ఇంకడానికి రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలకు పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ ముగ్గు పోసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కట్టడాల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. తద్వారా నీటి ఎద్దడికి అవకాశం ఉండదని చెప్పారు. విద్యార్థులకు, ప్రజలకు వీటిపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి వనరులు పుష్కలంగా లభించే విధంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, అనిల్ రావు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు సుస్థిరమైన పాలన సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే సాధ్యం

## కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి

## ముగిసిన రాజనీతి శాస్త్ర విభాగపు రెండు రోజుల జాతీయ సదస్సు







**నమస్తే హైదరాబాద్ :** సమాజ సమిష్టి ప్రయోజనాలే ద్యేయంగా, ప్రజలకు సుస్థిరమైన పాలన అందించడంలో సంకీర్ణ ప్రభుత్వాలు కీలకమని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు, ప్రజాస్వామ్యం అనే అంశంపై రెండు రోజులపాటు జరిగిన జాతీయ సెమినార్ ముగింపు కార్యక్రమం రాజనీతి శాస్త్ర విభాగాధిపతి సంకినేని వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ

నేటి రాజకీయాలను శాస్త్రీయ దృక్పథంతో నిరంతరం అధ్యయనం చేయాల్సిన బాధ్యత రాజనీతి శాస్త్ర విభాగం పోషించాలని కోరారు.

సంకీర్ణ రాజకీయాలు, ప్రభుత్వాలు బహుళ వర్గాల ప్రజల ఐక్యతకు ప్రతీకయే కాకుండా ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తాయని తెలిపారు.

ఓయూ సోషల్ సైన్స్ మాజీ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ కే.శ్రీనివాసులు జాతీయ సెమినార్ ముగింపు కీలక ఉపన్యాసం చేస్తూ ఏక పార్టీ ప్రభుత్వంలో పాలన అధికారం కేంద్రీకరించబడుతుందని, సంకీర్ణ ప్రభుత్వంలో పాలన అధికారం వికేంద్రీకరించబడుతుందని దీంతో శాసన, న్యాయ, కార్యనిర్వాహణ శాఖల అధికారాలకు రక్షణ ఉంటుందని తెలిపారు. ఏక కేంద్ర ప్రభుత్వాల పాలనలో సిబిఐ, ఈడి, ఎలక్షన్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలు కీలు బొమ్మలుగా మారే ప్రమాదం ఉందన్నారు. దేశంలో సంపద కొద్ది మంది పెట్టుబడిదారుల వద్ద కేంద్రీకరించబడిందని, అధికార వికేంద్రీకరణ అయినట్లు సంపద ప్రజల మధ్య వికేంద్రీకరణ కావాలన్నారు. లేకపోతే ఆర్థిక అసమానతలు పెరిగిపోయి భారతీయ సమాజం కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు వారిని ఆత్మగౌరవంతో నిలబడి అభివృద్ధి వైపు తీసుకువెళ్లే విధంగా ఉండాలి కానీ వారిని శక్తిహీనులుగా మార్చే విధంగా ఉండొద్దన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో పార్టీల మధ్య ఆరోగ్యకరమైన విమర్శ, ప్రతి విమర్శలు ఉండాలి కానీ అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన నష్టకరమన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రత్యేక అతిధి కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, కేయూ యు.జి.సి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున రెడ్డి, మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి.లక్ష్మనణ్ లు పాల్గొని ప్రసంగించారు. ఉదయం జరిగిన సెషన్ లో వివిధ యూనివర్సిటీలకు సంబంధించిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.వీరన్న నాయక్, డాక్టర్ హరిప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ సంజీవ్, డాక్టర్ విజయ్, డాక్టర్ సునీల్, డాక్టర్ భాగ్యమ్మ, రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష రాసేందుకు వెళ్లి ప్రాణాలు విడిచిన విద్యార్థి

హైదరాబాద్ నగరంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. టెన్త్ క్లాస్ ఎగ్జామ్ రాసి ఇంటికి వెళ్తున్న విద్యార్థిని బస్సు చక్రాల కింద పడి స్పాట్‌లోనే దుర్మరణం పాలైంది. గచ్చిబౌలి ఫ్లైఓవర్ మీద ఈ ఘటన జరిగింది. తెలంగాణలో మార్చి 21వ తేదీ నుంచి టెన్త్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. మార్చి 22, శనివారం సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష షెడ్యూల్ ఉంది. %బీ+హా% కాలనీలో నివాసం ఉంటున్న ప్రభాతి ఛత్రియ అనే పదో తరగతి విద్యార్థిని ఎగ్జామ్ ముగిసిన అనంతరం.. తన అన్న సుమన్ ఛత్రియతో కలిసి బైక్ ఇంటికి బయలుదేరింది. గచ్చిబౌలి నుంచి లింగపల్లి వైపు వెళ్తుండగా.. ఫ్లై ఓవర్ పై ప్రమాదవశాత్తు ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్ కింద పడిపోయారు. ఆ సమయంలో ప్రభాతి ఛత్రియ మీది నుంచి ఆర్టీసీ డబుల్ డెక్కర్ బస్సు వెళ్లింది. దీంతో విద్యార్థిని ప్రభాతి అక్కడికక్కడే తుదిశ్వాస విడిచింది. కాగా.. విద్యార్థిని సోదరుడు సుమన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించిన పోలీసులు, గాయపడ్డ సుమన్‌ను సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో అక్కడ భారీగా ట్రాపిక్ జామ్ అయ్యింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయపడిన సుమన్ ఛత్రియ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కళ్ల ముందే కూతురు మరణాన్ని తట్టుకోలేక కుటుంబ సభ్యుల తీవ్రంగా రోదిస్తున్నారు.

# మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ నియామకం





నమస్తే హైదరాబాద్ : గంభీరావుపేట్ మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కుడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదోన్నతి కల్పిస్తూ బాధ్యతలో నియమించారు.ఈ మేరకు శు క్రవారం కరీంనగర్ లో జరిగిన కోర్ కమిటీ సమావేశం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తూనే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ గా పూర్తి స్థాయి కమిటీల ఏర్పాటు,కార్యాచరణ అమలుకు కృషి చేయాలని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమ కార్యాచరణలో కూడెల్లి ప్రవీణ్ కుమార్ మాదిగ సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఉద్యమ కార్యాచరణ అమలుకు కృషి చేయాలని పిలుపునిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ తెలిపారు.

# గొర్రెల షెడ్ ను కాల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

## బాధితుడికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి బీజేపీ రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

నమస్తే హైదరాబాద్ : గొర్రెల షెడ్ ను అతికిరాతకంగా కాల్చి వేసిన వారిపై చర్యలు తీసుకొని భాధితునికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోరారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ చింతల్ గ్రౌండ్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు అక్కడే ఉన్న గొర్రెల షెడ్డును అతి కిరాతకంగా కాల్చి వేశారు.షెడ్డులో సుమారుగా 400 పైచిలుకు గొర్రెలు కాలి బూడిదయ్యాయి.విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు,వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సంఘటన స్థలాన్ని చేరుకొని అగ్నికి ఆహుతైన గొర్రెల షెడ్డును పరిశీలించి,బాధితులను పరామర్శించి ఈ సంఘటన వెనుక ఎవరున్నారు వారిపై తగిన చర్యలు తీసుకొని ప్రభుత్వం వీరికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలబోయిన చంద్రమోహన్,డివిజన్ అధ్యక్షులు అంకాల జనార్ధన్,బీజేపీ నాయకులు ఇనుముల అరుణ్,అమర్ గౌడ్,వేల్పుల నందు,తాళ్లపల్లి రమేష్,ప్రసాద్,రాజు,షాయబ్ షేక్,స్థానిక నాయకులు కొప్పుల క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.







# తెలంగాణ కమల దళపతిపై కొనసాగుతన్న రచ్చ..




తెలంగాణ భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎంపికపై అధిష్టానం కసరత్తు చేస్తోంది. అయితే ఎలాంటివారిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలన్న విషయంపై జాతీయ నాయకత్వానికి కీలక సూచనలు చేశారు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. అధ్యక్షుడి ఎంపిక బాధ్యతను రాష్ట్ర కమిటీకి అప్పగించవద్దని గోషా మహల్ ఎమ్మెల్యే అన్నారు. అలా చేస్తే అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారన్నారు. అందుకే కేంద్ర కమిటీనే ప్రెసిడెంట్‌ను ఎంపికచేయాలని రాజాసింగ్ కోరారు. కొత్త అధ్యక్షుడు సీక్రెట్ మీటింగ్లు పెట్టొద్దన్నారు. ధర్మం కోసం పనిచేసేవారికి ప్రాధాన్యతనివ్వాలన్నారు.బీజేపీ అధ్యక్ష పదవిపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్ష పదవి రేసులో లేనన్నారు. ప్రెసిడెంట్ పదవి వస్తుందని తాను సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోనన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎంపిక విషయంలో కేంద్రం ఎలా వ్యవహరిస్తుందో.. కార్యకర్తలు ఎలా ఉండాలో బండి సంజయ్ చెప్పారు. ఇదిలావుంటే, అధ్యక్షుడి ఎంపిక విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

గ్రూపులకు తావు లేకుండా అందరినీ కలుపుకుని పోయే నేత కోసం అధిష్టానం వడపోస్తుందని సమాచారం. ప్రస్తుతం బీజేపీ అధ్యక్ష పదవి రేసులో ఈటల రాజేందర్, డీకే అరుణ, రాంచందర్ రావు పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. తాను రేసులో లేనని బండి సంజయ్ ప్రకటించడంతో మల్కాజిగిరి నేతల్లో ఒకరికి లైన్ క్లియర్ అయినట్టేనన్న ప్రచారం జరుగుతోంది. అయితే హైకమాండ్ లెక్కలు వేరే ఉంటాయంటున్నారు బీజేపీ నేతలు. రేసులో లేని నేతలకు సైతం పదవి దక్కే అవకాశం ఉందంటున్నారు. ఉగాది కల్లా కొత్త సారథి ఎవరో క్లారిటీ వస్తుందంటున్నారు కమలనాథులు.

# అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థులకు విదేశాంగ శాఖ హెచ్చరిక!

అమెరికా ప్రభుత్వాధికారులు జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్‌డాక్టోరల్ విద్యార్థిని అదుపులోకి తీసుకోవడం, కొలంబియాకు చెందిన మరో విద్యార్థినిని అమెరికా నుంచి తనకు తానుగా వెళ్లిపోయేలా చేయడంతో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. అమెరికాలోని భారతీయ విద్యార్థులు అమెరికన్ చట్టాలను పాటించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ (%వీజూా%) శుక్రవారం స్పష్టం చేసింది. ఈ అంశంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. అమెరికా చర్యలకు గురైన ఇద్దరు భారతీయ విద్యార్థులు సాయం కోసం అమెరికాలోని భారత మిషన్లను సంప్రదించలేదని అన్నారు. వాషింగ్టన్ డీసీలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్‌డాక్టోరల్ విద్యార్థి బదర్ ఖాన్ సూరిని హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నాడనే అనే ఆరోపణలపై హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం సోమవారం రాత్రి అతన్ని అదుపులోకి తీసుకుంది.అలాగే కొలంబియా యూనివర్సిటీలో రంజని శ్రీనివాసన్ హింస, ఉగ్రవాదాన్ని సమర్థిస్తూ హమాస్‌కు మద్దతు ఇచ్చే కార్యకలాపాలలో పాల్గొన్నారనే ఆరోపణలతో ఆమె వీసా రద్దు చేశారు. ఆమె స్వయంగా కెనడాకు వెళ్లిపోయేలా చర్యలు తీసుకున్నారు. అంశంపై జైస్వాల్ మాట్లాడుతూ.. వీసా, ఇమ్మిగ్రేషన్ విధానంపై నిర్ణయాలు ఆయా దేశాల ప్రత్యేక హక్కు అని, సంబంధిత చట్టాలను పాటించాలని జైస్వాల్ అన్నారు. వీసా, ఇమ్మిగ్రేషన్ విధానం విషయానికి వస్తే, అది ఒక దేశపు సార్వభౌమ విధుల్లో ఉంటుందని, మా దేశానికి విదేశీ పౌరులు వచ్చినప్పుడు ఎలాగైతే భారత చట్టాలని గౌరవించాలని భావిస్తామో, అలాగే భారతీయ పౌరులు విదేశాలలో ఉన్నప్పుడు, వారు స్థానిక చట్టాలను కచ్చితంగా పాటించాలని మేం ఆశిస్తున్నాం అని అన్నారు.బదర్ ఖాన్ సూరిను అదుపులోకి తీసుకోవడంపై జైస్వాల్ స్పందిస్తూ.. అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు మీడియా నివేదికల ద్వారా మాకు తెలిసిందని, ఈ విషయమై అతను కానీ, అమెరికా ప్రభుత్వం కానీ భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించలేదని అన్నారు. అలాగే రంజని కేసు గురించి జైస్వాల్ మాట్లాడుతూ.. ఆమె సహాయం కోసం భారత రాయబార కార్యాలయాన్ని లేదా అమెరికాలోని ఏదైనా కాన్సులేట్‌ను సంప్రదించిన విషయం తమకు తెలియదని అన్నారు. మార్చి 5న విదేశాంగ శాఖ ఆమె వీసాను రద్దు చేసింది. మార్చి 11న రంజని కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (%జదీూ%) హోమ్ యాప్‌ను ఉపయోగించి అమెరికా విడిచి వెళ్లినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తెలిపింది.

# బంగ్లాదేశ్‌లో ప్రణాళికాబద్ధంగానే హింస, అణచివేత.. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలి: ఆర్ఎస్ఎస్



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారత ప్రతినిధి సభ సంచలన తీర్మానాన్ని ఆమోదించింది. బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజానికి సంఘీభావంగా నిలబడాలని నిర్ణయించింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను రాజకీయంగా పేర్కొనడాన్ని తప్పుబట్టింది ఆర్ఎస్ఎస్. దానిని మతపరమైన అంశాన్ని విస్మరించడం సత్యానికి దూరంగా ఉండటం లాంటిదన్నారు. బాధితుల్లో ఎక్కువ మంది హిందువులు, ఇతర మైనారిటీ వర్గాలేనని పేర్కొంది. బంగ్లాదేశ్ ఘటనలపై ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని ఆర్ఎస్ఎస్ ప్రతినిధుల సభ డిమాండ్ చేసింది.బంగ్లాదేశ్‌లో హిందూ, ఇతర మైనారిటీ వర్గాలు రాడికల్ ఇస్లామిస్ట్ శక్తుల చేతుల్లో నలిగిపోతున్నారని ఆర్ఎస్ఎస్ ప్రతినిధుల సభ అభిప్రాయపడింది. బంగ్లాదేశ్‌లో ప్రణాళికాబద్ధమైన హింస, అన్యాయం, అణచివేతపై అఖిల భారతీయ ప్రతినిధి సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇది స్పష్టంగా మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అంశం అని, దీనిపై ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని ఆర్ఎస్ఎస్ డిమాండ్ చేసింది. బంగ్లాదేశ్ హిందూ సమాజానికి సంఘీభావం తెలియజేయడానికి సమావేశం తీర్మానం చేసింది. సామాజిక జీవితంలో ఎక్కడైనా ఏదైనా సమస్య కనిపిస్తే, దానికి పరిష్కారం కోసం వెతకడం ప్రారంభించాలని ప్రతినిధుల సభ సూచించింది. ప్రభుత్వానికి కేవలం మెమోరాండం, సూచనలు ఇవ్వడం ఆర్ఎస్ఎస్ ఆలోచనా విధానం కాదని, సమాజంలోని అన్ని సమస్యలను మనం పరిష్కరిస్తామన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీ వర్గాలు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మతోన్మాద ఇస్లామిస్ట్ శక్తుల చేతుల్లో హింసకు గురికావడం కొత్తేమీ కాదు. బంగ్లాదేశ్‌లో హిందూ జనాభా నిరంతరం తగ్గడం (1951లో 22 శాతం నుండి నేడు 7.95 శాతానికి) వారి అస్తిత్వ సంక్షోభాన్ని సృష్టించారు. అయితే, గత సంవత్సరం జరిగిన హింస, ద్వేషానికి ప్రభుత్వ, సంస్థాగత మద్దతు తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. దీంతో పాటు, బంగ్లాదేశ్‌లో నిరంతర భారత్ వ్యతిరేక వాక్చాతుర్యం రెండు దేశాల మధ్య సంబంధాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది.

## సినిమా



# ఆ ప్రేమకు సమంత ఎమోషనల్..

టాలీవుడ్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఏమాయ చేసావే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన సామ్.. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలందరి సరనస సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. సౌత్ ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్ గా నిలిచింది సామ్. అయితే కొన్నాళ్లుగా సామ్ పర్సనల్ లైఫ్ ఒడిదుడుకులతో సాగుతున్న సంగతి తెలిసిందే. విడాకుల తర్వాత మానసిక ఒత్తిడి.. మయోసైటిస్ సమస్యతో పోరాడుతుంది సామ్. దీంతో కొన్ని నెలలుగా ఆమె సినిమాల్లో నటించడం లేదు. ఆరోగ్యం పూర్తిగా శ్రద్ధ తీసుకున్న సామ్.. ఇన్నాళ్లు విశ్రాంతి తీసుకుంది. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లో యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నిస్తుంది. ప్రస్తుతం అటు సినిమాలను ఒప్పుకుంటూ.. అలాగే ఇటు నిర్మాతగానూ మారింది. ఇదిలా ఉంటే.. ఇటీల తమిళ చిత్రపరిశ్రమలో జరిగిన ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సామ్.. అక్కడ అభిమానుల ప్రేమ చూసి ఎమోషనల్ అయ్యింది. సమంత స్టేజ్ పైకి వెళ్లగానే.. ఆమెకు ఘన స్వాగతం పలుకుతూ అక్కడున్న ఫ్యాన్స్ సమంత పేరును గట్టిగా అరవడం స్టార్ట్ చేశారు. అభిమానుల ప్రేమ చూసి సామ్ భావోద్వేగానికి గురయ్యింది. ఆ తర్వాత నవ్వుతూ.. అవును సమంత.. ఇది నా పేరు అంటూ కళ్ల నిండా నీళ్లతో బదులు ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతుంది.సమంత తమిళంలో చివరిసారిగా కతువాకుల రెండు కాదల్ మూవీలో కనిపించింది. సమంత అథర్వ నటించిన 'బానా కాతడి' సినిమాతో తమిళ సినిమాలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. తమిశంసో విజయ్, సూర్య, ధనుష్, శివకార్తికేయన్, విజయ్ సేతుపతిల సరసన నటించి స్టార్ డమ్ సంపాదించుకుంది. ఇప్పుడిప్పుడే సామ్ తిరిగి సినిమాల్లో యాక్టివ్ అవుతుంది.




# ప్రతిరోజూ ఈ ఒక్క పని చేసి చూడండి..!



ఎండుద్రాక్ష ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమైన పండ్లలో ఒకటి. దీనిని నానబెట్టి తీసుకోవడం వల్ల శరీరానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. నల్ల ఎండుద్రాక్షలో అనేక పోషకాలు, ఖనిజాలు, విటమిన్లు ఉన్నాయి. ఇవి శరీర ఆరోగ్యానికి ఉపకరిస్తాయి. ప్రతి రోజూ కొన్ని నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షలు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇప్పుడు నానబెట్టిన నల్ల ఎండుద్రాక్ష తినడం వల్ల కలిగే 7 ముఖ్యమైన ప్రయోజనాలను తెలుసుకుందాం.నల్ల ఎండుద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తంలో ఉన్న టాక్సిన్లను బయటకు పంపి శరీరాన్ని శుభ్రపరుస్తాయి. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను రోజూ తీసుకుంటే రక్తం శుభ్రంగా ఉండి శరీరంలోని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి.ఎండుద్రాక్షలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుంది. ఇది రక్తనాళాలపై ఒత్తిడిని తగ్గించి హై బీపీ, లో బీపీ సమస్యల్ని సర్దుబాటు చేస్తుంది. రోజూ కొన్ని నానబెట్టిన ఎండుద్రాక్షలు తింటే రక్తపోటు సమస్యలు ఉండవు.ఎండుద్రాక్షలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఎప్పటికప్పుడు మలబద్ధకం సమస్య ఉన్నవారికి ఇది అత్యుత్తమ పరిష్కార మార్గం. ఫైబర్ జీర్ణశక్తిని పెంచి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.నల్ల ఎండుద్రాక్షలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. రోగనిరోధక శక్తి పెరిగేలా చేసే ఒక మంచి ఆహారంగా ఇది పని చేస్తుంది.నల్ల ఎండుద్రాక్షలో కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు నిద్రని మెరుగుపరచడంలో సహాయపడతాయి. నిద్రలేమితో బాధపడుతున్నవారు ఈ ఎండుద్రాక్షను తీసుకుంటే వారి నిద్ర క్రమం సక్రమంగా మారుతుంది. శరీరానికి కావలసిన శాంతి విశ్రాంతి లభిస్తుంది.ఎండుద్రాక్షలో ఉన్న కొన్ని రకాల ఖనిజాలు, పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే గుండె జబ్బులు రావడానికి అవకాశం ఉంటుంది. ఎండుద్రాక్ష తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, విటమిన్ బి వంటి పోషకాలు మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది నరాలు, మెదడు కణాలకు కావాల్సిన శక్తిని అందించి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. పెద్దవారిలో మతిమరుపు సమస్యలను తగ్గించడంలో కూడా ఎండుద్రాక్ష ఉపయోగపడుతుంది. ఈ విధంగా నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# చరిత్రలో మరో మైలురాయిని అందుకున్న పతంజలి ఆయుర్వేద లిమిటెడ్..!




ఇటీవలి కాలంలో, బాబా రామ్‌దేవ్ కంపెనీ పతంజలి ఆయుర్వేదం బీమా రంగంలోకి ప్రవేశించింది. పతంజలి మాగ్మా జనరల్ ఇన్సూరెన్స్‌లో ప్రధాన వాటాను కొనుగోలు చేసింది. ఈ మేరకు ఒప్పందం పూర్తయిన తర్వాత, కంపెనీ ఈ బీమా సంస్థకు ప్రమోటర్‌గా మారింది. పతంజలి వ్యాపార పోర్ట్‌ఫోలియోను ముందుకు తీసుకెళ్లే దిశగా తొలి అడుగు పడింది.ఇది %ఖీవీజ+% రంగాన్ని దాటి ఆర్థిక సేవలలోకి పతంజలి వ్యూహాత్మక విస్తరణను ప్రతిబింబిస్తుంది. %ఖీవీజ+% ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన పతంజలి, దాని ప్రధాన వ్యాపారానికి మించి విస్తరిస్తోంది. భీమా వంటి ఆర్థిక సేవలలోకి ప్రవేశించడం, దాని గ్రూప్‌లోని నాలుగు కంపెనీలను %×ూూ%ల ద్వారా లిస్ట్ చేయడంతో పాటు అందం, వ్యక్తిగత సంరక్షణ వంటి ఆహారేతర వ్యాపారాలపై కూడా దృష్టి సారించింది. పతంజలి షాంపూలు, సబ్బులు, ఫేస్ వాష్‌లు, లోషన్లు వంటి సహజ, ఆయుర్వేద ఉత్పత్తుల శ్రేణితో అందం, వ్యక్తిగత సంరక్షణ రంగంలోకి విస్తరించింది. పతంజలి జాతి దుస్తుల విభాగంలోకి కూడా ప్రవేశించి కుర్తా, పైజామా, జీన్స్‌లు వంటి దుస్తుల శ్రేణిలో ప్రవేశించింది. ఆయుర్వేద ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్, ఆరోగ్యకరమైన జీవనశైలికి అనుగుణంగా పతంజలి సహజ, మూలికా పదార్థాలపై ప్రాధాన్యత ఇస్తుంది. పతంజలికి బలమైన పంపిణీ నెట్‌వర్క్ ఉంది. ఇది గ్రామీణ, పట్టణ మార్కెట్లను సమర్థవంతంగా చేరుకుంటుంది. పతంజలి యోగా, ఆయుర్వేదాన్ని తన బ్రాండ్ గుర్తింపులో విజయవంతంగా అనుసంధానించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని, ప్రాచీన భారతీయ వారసత్వాన్ని ప్రోత్సహిస్తోంది.పతంజలి ఆయుర్వేదం తన ప్రపంచ విస్తరణ ద్వారా ప్రాచీన భారతీయ వైద్య విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియాకు తన ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం ద్వారా, పతంజలి అంతర్జాతీయ మార్కెట్లలో స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్‌ను బలోపేతం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఉపయోగించి కంపెనీ తన ఉత్పత్తుల ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనితో పాటు, యోగా, ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది.

# 3 ఏళ్ల ప్రతీకారం తీర్చుకున్న ఆర్‌సీబీ..

ఐపీఎల్-18 తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) విజయం సాధించింది. బెంగళూరు జట్టు డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిన తర్వాత ఆర్‌సీబీ కేకేఆర్‌ను 3 సంవత్సరాల తర్వాత ఓడించింది.




ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 175 పరుగుల లక్ష్యాన్ని 16.2 ఓవర్లలోనే ఛేదించింది. విరాట్ కోహ్లీ 59 పరుగులు చేసి నాటౌట్‌గా తిరిగి వచ్చాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ 34 పరుగులు, ఫిల్ సాల్ట్ 56 పరుగులు చేశారు. కోల్‌కతా నుంచి వరుణ్ చక్రవర్తికి ఒక వికెట్ దక్కింది.టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 8 వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్య రహానె (56 పరుగులు) అర్ధశతకం సాధించాడు. సునీల్ నరైన్ 44 పరుగులు, అంగ్రిక్ష్ రఘువంశీ 30 పరుగులు అందించారు. బెంగళూరు బౌలర్లలో కృనాల్ పాండ్యా 3 వికెట్లు పడగొట్టాడు. జోష్ హాజిల్‌వుడ్ 2 వికెట్లు పడగొట్టాడు. యశ్ దయాల్, రసిక్ సలాం, సుయాష్ శర్మ తలా ఒక వికెట్ పడగొట్టారు.ఇరుజట్లు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ప్లేయింగ్ %శ×%): విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్ (వికెట్ కీపర్), రజత్ పాటిదార్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ, టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, రసిక్ దార్ సలాం, సుయాష్ శర్మ, జోష్ హాజిల్‌వుడ్, యష్ దయాళ్.కోల్‌కతా నైట్ రైడర్స్ (ప్లేయింగ్ %శ×%): క్వింటన్ డి కాక్(%ష%), వెంకటేష్ అయ్యర్, అజింక్య రహానే(%ఎ%), రింకు సింగ్, అంగ్‌క్రిష్ రఘువంశీ, సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, స్పెన్సర్ జాన్సన్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 23-03-25 (4).pmd 8 3/23/2025, 12:03 AM